ఆర్షధర్మం

mohan
PUBLICATIONS
Mohanpublication.com
Granthanidhi.blogspot.in



ఆర్ష ధర్మము

(చారు చర్య)

సంకలనము :

శ్రీ జానపాటి బాల నరస అప్పేశ్వర శాస్త్రి

ప్రచురణ కర్త
శ్రీ వేమూరి వేంకట సుందర శాస్త్రి
మేనేజింగ్ ట్రస్టీ
శ్రీ రామ తారక ఆంధ్ర ఆశ్రమము
B. 14./92, మానసరోవరం
వారణాసి 221

ఆర్ష ధర్మము (చారు చర్య)

Arsha Dharmamu (Charu Charya)

Compiled by
Sri J.B.N. Appeswara Sastry

Published by
Sri V.V. Sundara Sastry
Managing Trustee
Sri Rama Taraka Andhra Ashramam
B. 14/92, Manasarovar
Varanasi – 221 001

May, 2011 (Khara nama samvatsara Vaisakham)
Ganga Pushkaramulu

Price Dedication and Devotion
వెల : శ్రద్ధ భక్తి

Composed by :
D. Venu Gopal

Printed by :
Divine Printers
B. 15/28, Sonarpura
Varanasi 221 001

మా మాట

పరమేశ్వరుడు ప్రసాదించిన ఈ మానవ జీవితము లౌకిక పరముగా చూసిన సప్త ధాతువులతోను, షడ్వికారములతోను కూడిన అస్థి పంజరము. అదే ఆధ్యాత్మిక దృష్టితో చూసిన సమస్త జీవరాశులకన్న ఉత్కృష్టమైన శక్తిని ప్రసాదించి మోక్షమార్గమునకు ప్రయత్నము చేసే అవకాశమును కలిగించాడు పరమ దయాళువైన ఈశ్వరుడు. అట్టి సదవకాశమును ప్రతి వ్యక్తి తన శక్త్యానుసారము ప్రయత్నపూర్వకముగా ఆలోచించి, ఆచరించి తరించగలగాలి. పెద్దలు చెప్పినట్లు కృతయుగములో తపస్సు, త్రేతాయుగములో యజ్ఞము, ద్వాపరయుగములో దానము, కలియుగములో నామ స్మరణ ముక్తికి మార్గహేతువులు. కాగా అట్టి తేలికగా కనిపించే మార్గమునకు కూడ మనస్సు సహకరించక పోవటము మనకు సమాజములో కనిపిస్తూ ఉంటున్నది.

మానవుల సమున్నతోద్ధరణకు, శరీరము, మనస్సు, ఆత్మ సహకరించి సమగ్రమైన ఉద్ధతికి ప్రయత్నించాలి. యంత్ర, తంత్ర, భౌతిక శాస్త్ర రంగములలో అత్యద్భుతోన్నతి సాధించిన, సాధించుచున్న నేటి సమాజములో నైతిక విలువలు, మానవతా విలువలు వెనుకమార్గము పట్టి, మన చుట్టూ అశాంతి, హింస, క్షణికమైన విలువల కోసము ఆరాట పోరాటాలు మనము గమనిస్తూనే ఉన్నాము. శారీరక, మానసిక వికాసములతోడుగా ఆధ్యాత్మిక చింతన, పరోపకార భావన, వంటి సనాతన ధర్మ విలువలను పెంపొందించ వలసిన అవసరము ఎంతైనా ఉన్నది. మన పూర్వులు, ఇట్టి విషయములను, పరిస్థితులను ఊహించి, శాస్త్రముల ద్వారా, పురాణేతిహాసముల ద్వారా మానవ తరుణోపాయమునకు అనేక ధర్మాలను తేలిక పద్ధతిలో సభ్య సమాజమునకు దోహద పడేటట్లుగా ప్రచారము చేశారు. కాల ప్రభావము వలన అట్టి ధర్మములు,

ఆదర్శములు అడుగునబడి పోయి, కంప్యూటర్లు, సెల్ ఫోనులు, తక్కువ సమయములో ఎక్కువ ఐశ్వర్యాలను అనుభవించే మార్గాలు ఎక్కువై మన చుట్టూ ఉన్న వాతావరణము ప్రభావితమై అశాంతికి, అసౌఖ్యమునకు దారి తీస్తోంది. సాత్వికతతో కూడిన భక్తి భావాన్ని పెంపొందిచుటకు ఉడుతా భక్తిగా చేయు ప్రయత్నము ప్రస్తుత విషయము.

పవిత్ర క్షేత్రమైన వారాణసిలో, విశ్వనాథుని క్షేత్రములో, ఉత్తర వాహినయైన గంగా తీరములో, భగవాన్ శ్రీరామ చంద్ర మూర్తి ప్రేరణ మూలముగా, సన్యాస దీక్ష స్వీకరించిన శ్రీ శ్రీ శ్రీ రామ భద్రేంద్ర సరస్వతి స్వామి వారు ఆంధ్ర ప్రజానీకమునకు పవిత్ర కాశీ క్షేత్రములో హిందూ ధర్మ పద్ధతులను సక్రమముగా నిర్వహించు కొనుటకు శ్రీ రామ తారక ఆంధ్ర ఆశ్రమమును స్థాపించుట జరిగినది. వారి తదనంతరము వారి పూర్వాశ్రమ కుమారుడైన శ్రీ వేమూరి శ్రీరామ చంద్ర మూర్తిగారు, వారి సహధర్మచారిణియైన శ్రీమతి కుసుమాంబగారితో (మా పూజనీయ జననీ జనకులు) పాటు కాశీలో ఆంధ్ర ఆశ్రమములో నివసించి, ఆశ్రమమునకు, భక్తజనులైన యాత్రికులకు సేవలనందిస్తూ కాలక్రమేణ శివసాయుజ్యమును పొందినారు. వారి ద్వారా జన్మపొందిన మేము ఇదివరలో మా అమ్మగారి స్మృతి చిహ్నముగా "శ్రీ కాశీ స్తోత్ర కుసుమ కదంబమ్" అను పేరుతో కాశీలోని దేవతల స్తోత్రములను, ఆధ్యాత్మిక స్తోత్రములను పొందు పరిచి ఒకచిన్ని పొత్తమును వెలువరించినాము. అది బహుళ యాత్రిక ప్రజాదరణ పొందుట మా భాగ్యవిశేషము.

ఆ తరువాత కొద్ది కాలమునకు మా నాన్నగారు వయో వృద్ధులై అనారోగ్యమువలన వ్యాధిగ్రస్తులై పరమ పవిత్ర కాశీ క్షేత్రములో దేహత్యాగము చేయుట సంభవించినది. మా జననీ జనకుల నిస్వార్థ సేవకు స్మృతి చిహ్నముగా,

మన హిందూ సంప్రదాయ, సనాతన ధర్మమును ఆచరించుటకు చిన్ని ప్రేరేపణగా దైవ ప్రార్థనలు, ఆచార సంప్రదాయములు, సమాజోద్ధరణకు ఉపయోగించు ప్రాచీన గ్రంథములు (శతకములు వగైరా) భాగములు జోడించి ఒక చిన్ని గ్రంథమును వెలువరించు ప్రయత్నమే ఈ పుస్తక సంకలనము. మన తెలుగు సాహిత్యములో సామాజిక స్పృహ కల్పించు శతకములలో కొద్ది భాగములు ఇందు ఉదహరింప బడినవి. యువతలో ఇవి ఉత్సాహమును ప్రేరేపించునని భావన. భక్త జనులలో నామ స్మరణము, భక్తి భావమును ఏ కొద్ది మందిలోనైనా ఈ గ్రంథరాజము పెంపొందించినచో మా పవిత్ర జననీ జనకుల స్మృతి చిహ్నముగా మేము చేసిన ఈ ప్రయత్నము సఫలీకృతమైనట్లుగా భావించగలవారము.

ఈ ప్రయత్నములో పురాణ గ్రంథములను పరిశీలించి, మంచి విషయములను సంకలనము చేసి ఇచ్చిన పండితులు, విశ్రాంత రైల్వే ఇంజనీరుగారు శ్రీ జానపాటి బాలనరస అప్పేశ్వర శాస్త్రి గారికి మేము కృతజ్ఞులము. మా ప్రయత్నములో అనేక విధములుగా సహాయ సహకారములందించిన వారికి మా అభివందనములు తెలుపుకుంటూ శ్రీ విశాలాక్షి, అన్నపూర్ణ గంగా సమేత శ్రీ విశ్వనాథుని అనుగ్రహము మానవాళిపై ప్రసరింప వలెనని కోరుచున్నాము.

ఇట్లు
బుధజన విధేయులు
వేమూరి వేంకట సుందర శాస్త్రి
వేమూరి వేంకట విశ్వనాథ్
వేమూరి వేంకట సీతారామ్

ధర్మో రక్షతి రక్షితః

మానవజాతి మనుగడ దైవకృపపై ఆధారపడియున్నది. కనుక కష్టముల నుండి కాపాడబడుటకు మాత్రమే దేవుని ప్రార్థింపక, కష్టములు రాకుండ, సమస్త సుఖములు సిద్ధించునట్లు నిత్యము దేవుని ప్రార్థించుట ప్రతి వ్యక్తి కర్తవ్యము.

హిందూ సంప్రదాయముననుసరించి పరమాత్మ, తాను ఆదిమధ్యాన్తరహితుడయినను ఏ జీవికి ఏ కోరిక నెఱవేర్చవలయునో, ఆయా దేవత రూపమున వారిని ఆదుకొనుచున్నాడు. "జిహ్వాకొక రుచి, పుఱెక్కొక బుద్ధి" యను నానుడి ననుసరించి ఒక్కొక్కరికి ఒక్కొక్క దేవతపై పూర్తి నమ్మకము. పూర్వము పురాణ ప్రసిద్ధ దేవతలనే అందరునూ నమ్మి కొలిచెడివారు. కలికాల ప్రభావమున తాము నమ్మిన, తమ కోరికలు తీర్చిన గురువులందరునూ జగద్గురువులుగను, మహాత్ములందరునూ పరమాత్మ స్వరూపులుగను కీర్తింపబడుచున్నారు. తత్కాల ముఖ్యమయిన అవసరములు తీరుటచే జన్మించిన ప్రతి జీవియూ మరణించువరకునూ తాను సుఖముగా యున్నాననువారు లేరుగదా! కనుక జన్మేలేకున్న జరామరణ బాధలుండవు. తత్కాల బాధలనుండి ఉపశమనము పొందిననూ మరల జన్మలేని సాయుజ్యముక్తి, అనగా జన్మరాహిత్యమునకు పరమాత్మను ప్రార్థింపవలయును. మహాభారతమున,

> బ్రహ్మాకృతయుగో దేవః త్రేతాయాం భగవాన్హరిః
> ద్వాపరే భగవాన్విష్ణుః కలౌదేవో మహేశ్వరః

కలికాలమున జన్మరాహిత్యమొసగునది మహేశ్వరుడని తాత్పర్యము.

బాలలు విద్యాప్రాప్తికి గురుప్రార్థన, సరస్వతీ ప్రార్థన చేతురు. ధనప్రాప్తికి

లక్ష్మీ ప్రార్థన, స్త్రీ సౌభాగ్యమునకు మంగళగౌరి ప్రార్థన, అట్లే వారివారి మతానుసారముగ షణ్మత ప్రార్థనలతో ముక్తిదాయకమగు మహేశ్వర ప్రార్థనలు ఇందు పొందు పరుపబడినవి. నిద్ర లేచినది మొదలుగ మరల పరుండు వరకును ముఖ్యమగు ప్రార్థనలు అవశ్యము చేయవలయును.

సనాతన సంప్రదాయము పాటించని హిందూ వ్యవస్థ ఛిన్నా భిన్నమగును. తలిదండ్రులు బిడ్డలకు మార్గదర్శకులై వారి భవితవ్యము తీర్చి దిద్దవలయును.

జానపాటి బాలనరస అప్పేశ్వర శాస్త్రి
సనాతన ధర్మప్రచారక
కాశీ వాసి



శ్రీ కాశీ సంకల్పము

... ... శుభే శోభనే మహూర్తే శ్రీ మహావిష్ణో రాజ్ఞయా ప్రవర్త మానస్య ఆద్య బ్రహ్మణః ద్వితీయపరార్థే శ్వేత వరాహకల్పే వైవస్వత మన్వంతరే, అష్టా వింశతితమే కలియుగే, ప్రథమ పాదే, విక్రమ శకే, బౌద్ధావతారే, జమ్బూద్వీపే, భరతవర్షే, భరత ఖండే, మేరోః దక్షిణ దిగ్భాగే, వింధ్యస్యోత్తర ఆర్యావర్తైకదేశే, అసీ వరణయో ర్మధ్యే, అవిముక్త వారాణసీ క్షేత్రే, ఆనందవనే, మహాశ్మశానే, గౌరీ ముఖే, త్రికంటక విరాజతే , ఉత్తర వాహిన్యాః భాగీరథ్యాః పశ్చిమేతీరే, బ్రహ్మనాళే, మహామణికర్ణికా క్షేత్రే, శ్రీ విశ్వేశ్వరాది త్రయస్త్రిం శత్కోటి దేవతా గోబ్రాహ్మణ హరిహర గురుచరణ సన్నిధౌ, అస్మిన్ వర్తమాన వ్యావహారిక బార్హస్పత్య మానేన ... ... నామ సంవత్సరే, చాంద్ర సౌరమానాభ్యాం ... ... నామ సంవత్సరే ... ... ఆయనే, ... ఋతౌ, ... మాసే, ... పక్షే, ... శుభ తిథౌ ... ... వాసరే, శుభ నక్షత్రే, శుభ యోగే, శుభ కరణే ఏవం గుణ విశేషణ విశిష్టాయాం శుభ తిథౌ శ్రీమాన్ / శ్రీమతి --- --- --- గోత్రః / గోత్రా --- --- --- నామ ధేయః / నామధేయా శ్రీ మతః/శ్రీమత్యాః --- --- --- గోత్రస్య / గోత్రాయాః --- --- --- నామ ధేయస్య / నామ ధేయాయాః ధర్మపత్నీ సమేతస్య / సభర్తృకాయాః సహకుటుంబస్య / సహ కుటుంబాయాః మమ క్షేమ స్థైర్య ధైర్య విజయ అభయ ఆయురారోగ్య ఐశ్వర్యాభి వృద్ధ్యర్థం ధర్మార్థ కామ మోక్ష చతుర్విధ ఫల పురుషార్థ సిద్ధ్యర్థం ఇహజన్మని జన్మ జన్మాంతరేషు మనోవాక్కాయ కర్మభిః జ్ఞానాజ్ఞానకృత సర్వ పాపక్షయార్థం శ్రీ విశాలాక్షీ అన్నపూర్ణా సమేత శ్రీ కాశీ విశ్వేశ్వర దేవతా ప్రీత్యర్థం మహామణికర్ణికా / భాగీరథీ స్నాన మహం కరిష్యే.

విషయసూచిక

ప్రాతః కాల కార్యక్రమము

మానవులు ఏ చిన్న కష్టము వచ్చినా "ఈరోజు లేచి ఏవరి ముఖము చూశామో ఇలా జరిగినది" అనుకొనుట సహజము. మన ప్రారబ్దమునకు పరనింద చేయుట పాపము. కనుక అట్టి నిందనరికట్టుటకు మానవులు నిద్రలేచి కనులు తెరచినవెంటనే వారి అరచేతులలో దేవతల నాహ్వానించి నమస్కరించవలెను.

కరాగ్రే వసతే లక్ష్మి, కరమధ్యే సరస్వతి
కరమూలేతు గౌరీం తాం ప్రభాతే కరదర్శనమ్।

అసలు నిద్రనుండి ఎప్పుడు లేవాలి?

బ్రహ్మీ ముహుర్తే ఉత్థాయ,
బ్రహ్మీముహుర్తే యానిద్రా, సాపుణ్యక్షయకారిణి ।। (రత్నావళి)

బ్రహ్మ మూహూర్తమనగా, సూర్యోదయమునకు ముందు 96 నిమిషములనుండి 48 నిమిషములవరకు. ఆ సమయమున నిద్రలేచి దైవప్రార్థన చేయనివారల పూర్వజన్మల పుణ్యము కూడ హరించిపోవును. అ సమయమున దేవేంద్ర సభలోని మన పితృదేవతలు, అప్పుడు నిద్రలేచి దైవప్రార్థన చేయుచున్న తమ సంతతిని దీవింతురు. కనుక భుక్తి ముక్తులనొసగు పరమాత్మను ప్రార్థించవలెను.

శ్రీ భూమీ సహితం ముక్తామణి విభూషితమ్
నమామి వామనం విష్ణుం భుక్తి ముక్తి ఫలప్రదమ్||

ఇక పడకనుండి క్రిందికి దిగుతూ భూమిపై కాళ్లుపెడతాము. భూదేవి, భూమాత యని భూమి పంచభూతములలో నొకటి గదా! అందువలన పాదములు పెడుతున్నందుకు క్షమాపణ చెప్పవలెను. ఆ భూమాతకు కోపం వస్తే భూకంపముల రూపమున ఎంతటి విపత్తు సంభవిస్తుందో మనకు తెలుసును గదా! కనుక

సముద్ర వసనే దేవి, పర్వతస్థనమండలే
విష్ణుపత్నీ నమస్తుభ్యం, పాదస్పర్శం క్షమస్వమే||

తదుపరి కాలకృత్యములు, దంత ధావనము. వీనిని తూర్పు పశ్చిమ ముఖముతో చేయరాదు. ఉత్తర దక్షిణ ముఖములుగా చేయవలయునని వశిష్ఠ స్మృతి వాక్యము.

స్నానము : పురుషులు దిగంబరులుగను, స్త్రీలు కురులు చివర ముడి వేసుకొనక దిగంబరులుగ జడలు విరియబోసుకొని యున్న సమయమున గాలిలో తిరుగు పిశాచములు ఆవహించు అవకాశము గలదు. స్నానమాచరించు నీటిలో పుణ్య నదులగు గంగ, యమున, గోదావరి, సరస్వతి, నర్మద, సింధు, కావేరి, తుంగభద్రా, కృష్ణవేణులను మనసా స్మరించి ఆవాహన చేసి అట్టి జలముతో స్నానమాడిన, ఆయా నదులలో స్నానము చేసిన ఫలితము గల్గును. గంగ, గంగ యని

గంగానదిని ఎన్నియోజనముల దూరమునుండి మనసా తలంచిన చాలును, వారిపాపము లన్నియూ నాశనమయి విష్ణులోకము జేరుదురని శాస్త్రవచనము.

గంగేచ యమునేచైవ గోదావరి సరస్వతి
నర్మదా సింధు కావేరీ జలేఽస్మిన్ సన్నిధిం కురు||

కావేరీ తుంగభద్రాచ కృష్ణవేణ్యాచ గౌతమీ
భగీరథీతి విఖ్యాతాః పంచగంగా ప్రకీర్తితాః ||

గంగా గంగేతి యో బ్రూయాత్ యోజనానైశతేరపి
ముచ్యతే సర్వపాపేభ్యో విష్ణులోకం సగచ్ఛతి||

స్నాన సమయము

తెల్లవారు ఝామున గం|| 4 – 5 మధ్య ఋషి స్నానము
తెల్లవారు ఝామున గం|| 5 -6 మధ్య దైవ స్నానము
ఉదయము గం|| 6 – 7 మధ్య మానవ స్నానము
ఉదయము గం|| 7 తరువాత రాక్షస స్నానము

వస్త్ర ధారణ

దైవ కార్యములు పొడి వస్త్రము ధరించి చేయవలయును. తెల్ల జిల్లేడు నారతో నేసిన ధావళియనునది పవిత్రము. నారపట్టు,

మంచిపట్టు, సిల్క్ బట్టలు మధ్యమము. వీనితో భోజనము చేసిన యడల మరల ఉతకనిదే పనికి రావు. విడిగా ఏరోజుకారోజు ఉతికి ఆరవేసిన నూలు బట్టలు ధరింపవచ్చును.

ముఖాలంకరణ

వినా భస్మ త్రిపుండ్రేన, వినా రుద్రాక్షమాలయా
పూజతోఽపిమహాదేవి నస్యాత్తస్య ఫలంలభేత్||

శ్రీకరంచ పవిత్రంచ శోక రోగ నివారణం
లోకేవశీకరం పుంసాం భస్మం త్రైలోక్య పావనమ్||
తత్సర్వం ఫలితం నాస్తిలలాటే తిలకం వినా

భస్మ త్రిపుండ్రములుగాని, తిరుచూర్ణ ఊర్ధ్వ త్రిపుండ్రములుగాని, రుద్రాక్షమాలగాని, లేదా వారివారి మతానుసారము ఏమాలనైననూ ధరించి, భ్రుకుటిన కుంకుమ ధారణ లేక, చేయు దైవకార్యములు ఫలించవు. ముఖాలంకరణ వలన హిందూత్వపరిరక్షణతో పాటుగా దృష్టిదోష నివారణ యగును.

స్నానం, దానం, జపోహోమం సంధ్యా స్వాధ్యాయ కర్మ సు
ఊర్ధ్వ పుండ్ర విహీనశ్చ తత్సర్వం నిష్ఫలం భవేత్||

శ్రాద్ధే, యజ్ఞే, జపో, హోమే, వైశ్వ దేవే, సురార్చనే
ధృత త్రిపుండ్ర పూతాత్మా మృత్యుంజయతి మానవః||

మాలా ధారణ

వారి మతానుసారము, ఉపాస్య దైవతమునకు తగిన మాల ధరించి, స్వీకృత మంత్ర జపమాచరింపలెను. శంఖమాల, పగడమాల, మణిమాల, ముత్యాలమాల, పద్మాక్షమాల, సువర్ణమాల, కుశ గ్రంధిమాల, రుద్రాక్షమాల. ఇని ఒకదానికంటె మరియొకటి సహస్రాధిక ఫలమునిచ్చును. రుద్రాక్షమాల ఫలితమనంతము.

ఆసనము

శుచౌ దేశే ప్రతిష్ఠాప్య స్థిరమాసన ముత్తమమ్
నాత్యుచ్ఛ్రితం, నాఽతి నీచం చేలాజినకుశోత్తరమ్||

శ్రీమద్భగవద్గీత ఆరవ అధ్యాయము, ఆత్మ సంయమయోగమున శ్రీకృష్ణ పరమాత్మ ఆదేశించిన విధముగ చక్కని పీటపై దర్భాసనము, దానిపై లభ్యమయినచో జింక చర్మము, దానిపై చిత్రాసనము వేసికొని తూర్పు ముఖముగ కూర్చుని దైవ కార్యములాచరించవలెను. తూర్పు ముఖము సర్వకార్యార్థ సిద్ధిని, ఉత్తర ముఖము కేవల మోక్షసిద్ధిని కల్గించును.

ఆసనమునకు తగినవి

దర్భాసనము పుష్టికరము. కంబళి దుఃఖ హరము. చిత్రాసనము కామ్యసిద్ధి. జింక చర్మము జ్ఞాన సిద్ధి. పులి చర్మము

మోక్షము. ధవళ వస్త్రము శాంతి ప్రదము.

ఆసనమునకు కూడనివి

భూమి దుఃఖము. రాయి వ్యాధి. వెదురు దరిద్రము, కొయ్య దౌర్భాగ్యము, గడ్డి యశోహాని, చిగురుటాకులు చిత్తభ్రమణము. కనుక తెల్లటి వస్త్రమయినను లేకుండ చెక్క పీటలపై కూర్చొనరాదు.

దైవచింతనము

ప్రార్థన, పూజ, జపము, ధ్యానము, యోగము, సంధ్యా వందనములు, పేటికయినను ముందుగా మనసును దైవచింతనలోనికి మార్చుటకు ప్రయత్నముగ మాతృ, పితృ, ఆచార్య, సృష్టి, స్థితి, లయకారులను తలంచవలయును.

మాతృదేవోభవ, పితృదేవోభవ యని వారి రూపములను మానసికముగ కనుల ముందుకు తెచ్చుకొని నమస్కరించి తర్వాత ఆచార్య దేవోభవ యని

గురుప్రార్థన

గురుబ్రహ్మ గురుర్విష్ణుః గురుదేవో మహేశ్వరః

గురుసాక్షాత్పరం బ్రహ్మ తస్మై శ్రీ గురవే నమః

విఘ్నేశ్వర ప్రార్థన

శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజం
ప్రసన్న వదనం ధ్యాయేత్సర్వ విఘ్నోపశాంతయే||

సరస్వతీ దేవి ప్రార్థన

సరస్వతి నమస్తుభ్యం వరదే కామరూపిణి
విద్యారంభం కరిష్యామి సిద్ధిర్భవతుమే సదా||

బ్రహ్మ దేవుని ప్రార్థన

త్వం వై చతుర్ముఖో బ్రహ్మ సత్యలోక పితామహ
ఆగచ్ఛ మండలేచాఽస్మిన్ మమసర్వార్థ సిద్ధయే||

లక్ష్మీ దేవి ప్రార్థన

లక్ష్మీం క్షీరసముద్ర రాజ తనయాం శ్రీరంగ ధామేశ్వరీం
దాసీభూత సమస్త దేవ వనితాం లోకైక దీపాంకురాం
శ్రీమన్మంద కటాక్షలబ్ధ విభవద్బ్రహ్మేంద్ర గంగాధరాం
త్వాం త్రైలోక్య కుటుంబినీం సరసిజాం వందే ముకుంద
ప్రియామ్||

విష్ణుమూర్తి ప్రార్థన

శాంతాకారం భుజగశయనం పద్మనాభం సురేశం
విశ్వాకారం గగనసదృశం మేఘవర్ణం శుభాంగం
లక్ష్మీకాంతం కమలనయనం యోగిహృద్యాన గమ్యం
వందే విష్ణుం భవభయహరం సర్వలోకైక నాధమ్||

పార్వతి దేవి ప్రార్థన

సర్వస్వరూపే సర్వేశి సర్వశక్తి సమన్వితే
భయేభ్యస్త్రాహినో దేవి నారాయణి నమోஉస్తుతే
సర్వమంగళ మాంగల్యే శివే సర్వార్థసాధకే
శరణ్యే త్ర్యంబకేదేవి నారాయణి నమోஉస్తుతే||

ఈశ్వర ప్రార్థన

వందేశంభుముమాపతిం సురగురుం వందేజగత్కారణం
వందేపన్నగ భూషణం మృగధరం వందేపశూనాం పతిం
వందేసూర్య శశాంక వహ్నినయనం వందేముకుంద ప్రియం
వందే భక్త జనాశ్రయంచ వరదం వందే శివం శంకరమ్||

సంధ్యావందనము

సంధ్యా వందనమనగా, ఇది ప్రత్యేకముగ బ్రాహ్మణ కులములోని, లేదా యజ్ఞోపవీత ధారులకు మాత్రమని సర్వజనాభిప్రాయము. ఇది అజ్ఞాన జనితము. ఆబాలవృద్ధ స్త్రీశూద్రాది సమస్త మానవాళికి సంధ్యావందనమావశ్యకము. సంధ్యావందనమను పదము యొక్క భావము సంధ్యాకాలమున సూర్యభగవానుని, సవితృమండలమున ధ్యానించుటయని గదా!

సూర్య భగవానుడు ప్రత్యక్ష దైవము.. త్రిమూర్త్యాత్మకుడుగా ధ్యానింతుము.

ఉదయం బ్రహ్మ స్వరూపం మధ్యాహ్నేతు మహేశ్వరం,
సాయంకాలే సదావిష్ణుః త్రిమూర్త్యంచ దివాకరమ్ ||

ఉదయము బ్రహ్మగా, ప్రతినిత్యము మరణ రూపమగు సుషుప్తి నిద్రనుండి జీవులను పుట్టించి, మధ్యాహ్నము రుద్రునిగా, జీవులను హింసించి వ్యాధిగ్రస్తులను చేయు సూక్ష్మజీవులను లయముచేసి, సాయంత్రము ప్రాణ శక్తిదాయకమగు అరుణ కిరణ జాతముతో పోషించు విష్ణువుగా పరమాత్మ. మానవ మాత్రులందరును సూర్యోదయమునకు ముందు, సూర్యాస్తమయమునకు ముందు, మధ్యాహ్నము మార్తాండ సూర్యుని ధ్యానింప వలయును.

అగ్రజాతి ఉపవీతులకు విధి విధానము ప్రత్యేకము.

ప్రాణాయామము

ప్రాణాయమైర్వినాయద్యత్కృతం కర్మ నిరర్థకం
అతోయత్నేనకర్తవ్యం ప్రాణాయామః శుభార్థినా||

ప్రాణాయామము చేయకుండ చేసే పనులన్నియూ నిరర్థకములగును. ప్రాణాయామం అంటే ఏమి? ఎందుకు చేయాలి? దైవచింతనలో మనసు లగ్నమై, యాంత్రికంగా అవయవాలు మాత్రం పనిచేయటంకాకుండా మనసును కట్టుదిట్టం చేయునది ప్రాణాయామం.

వాయురోధనాత్ లీయతేమనః
జాలపక్షివత్ రోధసాధనమ్||

నష్టమాసః ఉత్కృష్టయోగినః
కృత్యమస్తికం స్వస్థితాయతః||

యోగః చిత్త వృత్తి నిరోధః||

సగర్భ ప్రాణాయామమనగా అంతర్కుంభకంలో చేసే జపం పూర్తి ఫలప్రదం.

శిఖ, యజ్ఞోపవీతములు

సదోపవీతీనా భావ్యం సదాబద్ధ శిఖేనచ
విశిఖోఽనుప్యుపవీతశ్చ యత్కరోతి నతత్కృతమ్||

సదోపవీతమనగా, యజ్ఞోపవీతము భిన్నము కాకుండా, ముడులు లేకుండా దానికి తాయత్తులుగాని, తాళం చెవులు గాని కట్టకుండా తొమ్మిది పోగులూ ఏరోజు కారోజు విడివిడిగా ఉన్నవాయని చూచుకుంటూ, అలా లేకుంటే మరల క్రొత్త యజ్ఞోపవీతం వేసికొని, బద్ధ శిఖ అంటే శిఖాస్థానమున క్రొద్ది వెంట్రుకలు గల్గియుండుట కాకుండా ముడిగల శిఖ గల్గియుండుట. ముడిలేని శిఖ కాలకృత్యములందును, అశౌచమునందును మాత్రమే గల్గి యుండవలెను. ఉత్తర హిందూస్థానమున ఆబాల వృద్ధ హిందువులందరునూ శిఖ గల్గియుందురు.

శిఖ, యజ్ఞోపవీతములు పైవిధముగా యుండక చేయుదైవ కార్యములు చేసిననూ చేయనట్లేయని శ్లోక తాత్పర్యము.

ప్రాణాయామ, ఆచమనముల తర్వాత దీపారాధన

సాద్యం త్రివర్తి సంయుక్తం

అను మంత్రము చెప్పుచూ ఏనూనెతోనో ఎన్ని వర్తులో వేయుటకాకుండా, ఈశ్వర ప్రీతిగా ఆవునేయిగాని, అమ్మవార్ల ప్రీతిగా నువ్వుల నూనెగాని వేసి, ప్రమిదలో రెండు అడ్డ వర్తుల మధ్యలో ఒక కుంభవర్తి వేసి, ఏక హారతిలోని వెలిగించిన వర్తితో ఘంటానాదం చేస్తూ మంత్రయుక్తంగా ముందు ఎడమవైపు వర్తి, తర్వాత కుడివైపు వర్తి

తదుపరి మధ్యవర్తి వెలిగించి, ప్రమిదకు అలంకారం చేసి అక్షతలు పుష్పం ఉంచి నమస్కరించవలెను. ఇట్లు చేయుటలో చాలా తత్వము ఇమిడి యున్నది. ప్రాణాయామ విధానముగా ఇడా, పింగళలుగా అడ్డవత్తులు సుషుమ్నగా కుంభవర్తిని భావిస్తూ పరమాత్మను జ్ఞానజ్యోతిని వెలిగింపగోరుచూ,

భో! దీపబ్రహ్మ రూపేణ ఆత్మానాం హృది సంస్థితః
ఇడా, పింగళా, సుషుప్తి స్వరూప జ్యోతిర్భగవత్యైనమః ||

అని నమస్కరించాలి. అడ్డ వత్తులు ఏ దిక్కుచూచిన, దాని ఫలితాన్ని కూడా శాస్త్రం నిర్ధారించినది.

రవేరస్తం సమారభ్య యావత్సూర్యోదయో భవేత్
యస్య తిష్టే ద్గృహే దీపస్తస్య నాస్తి దరిద్రతా ||

తా. సూర్యాస్త సమయం నుండి సూర్యోదయం వరకు ఏ ఇంట దీపం ఉండునో ఆయింట దరిద్ర ముండదు.

ఆయుర్వర్ధః ప్రాఙ్ముఖో దీపో, ధనదస్యాదు దఙ్ముఖః,
ప్రత్యఙ్ముఖో దుఃఖదోఽసౌ, హానిదో దక్షిణాముఖః
స్థాపితాయదిచైవస్యుర్దితక్షుదీపాశ్చ తస్సుఖ
శుభదాస్తే సదాసర్వేనదోషస్తత్రకశ్చన ||

అడ్డ వర్తులు తూర్పు చూస్తూ వెలిగితే ఆయువు వృద్ధి, ఉత్తర

ముఖం ధన, ధాన్య సమృద్ధి, పశ్చిమము దుఃఖము, దక్షిణము హాని జరుగును. శుభకర్మలు దీపారాధనచేసి ఆరంభింపవలెను.

దీపారాధన తర్వాత ఘంటానాదం చేస్తూ

ఆగమార్థంతు దేవానాం, గమనార్థంతు రాక్షసాం
కురు ఘంటారవం తత్ర దేవతాహ్వానలాంఛనం||

అని దేవతల నావాహనచేసి, వారివారి శక్త్యనుసారం, భక్త్యనుసారం, జప, ధ్యాన, పూజ, అభిషేకములు చేయవలెను.



సర్వదేవతా స్తుతి

విఘ్నే శ్వర ప్రార్థన

శుక్లాంబరధరం విష్ణుం శశి వర్ణం చతుర్భుజం
ప్రసన్న వదనం ధ్యాయేత్సర్వ విఘ్నోప శాంతయే||
అగజానన పద్మార్కం గజానన మహర్ని శం
అనేకదం తం భక్తానా మేక దంత ముపాస్మహే||

తుండమునేకదంతమును తోరపు బొజ్జయు వామహస్తమున్
మెండుగ మ్రోయు గజ్జలును మెల్లని చూపుల మందహాసమున్
కొండొక గుజ్జురూపమున కోరిన విద్యలకెల్ల నొజ్జయైయుండెడి
పార్వతీతనయ ఓయి గణాధిప నీకు మ్రొక్కెదన్||

సరస్వతి ప్రార్థన

సరస్వతీ నమస్తుభ్యం వరదే కామరూపిణి
విద్యారంభం కరిష్యామి సిద్ధిర్భవతుమే సదా||
పద్మ పత్ర విశాలాక్షి పద్మకేసర వర్ణిని
నిత్యం పద్మాలయాం దేవి సామాం పాతు సరస్వతి||
శ్రీవిద్యా బగళాముఖీ భగవతీ చింతామణీ శ్యామలా
దేవీ వశ్యముఖీ సమాహ్వాయములన్ దీప్యన్||
మహామన్త్ర యన్త్రావిర్భూతి నిజాంశ్రితాశ్రితుల

కిష్టైశ్వర్యముల్ జేయు, చిద్భావాకారత
నొప్పు శాంభవి ననున్ ప్రజ్ఞాన్వితున్ జేయుతన్||

శ్రీరామ ప్రార్థన

ఆపదామపహర్తారం దాతారం సర్వసంపదాం
లోకాభిరామం శ్రీరామం భూయోభూయో నమామ్యహమ్ ||
శ్రీ రాఘవం దశరధాత్మజ మప్రమేయం
సీతాపతిం రఘుకులాన్వయ రత్నదీపం||
ఆజానుబాహుం అరవింద దళాయతాక్షం
రామం నిశాచరవినాశకరం నమామి||

శ్రీ కృష్ణ ప్రార్థన

వసుదేవసుతం దేవం కంసచాణూర మర్దనం
దేవకీ పరమానందం కృష్ణం వందే జగద్గురుమ్||

కృష్ణాయ వాసుదేవాయ దేవకీనందనాయచ
నందగోప కుమారాయ గోవిందాయ నమోనమః||

ఏకశ్లోకీ శ్రీమద్రామాయణము

ఆదౌ రామతపోవనాది గమనం హత్వామృగం కాంచనం
వైదేహీ హరణం జటాయు మరణం సుగ్రీవ సంభాషణం

వాలీనిగ్రహణం సముద్ర తరణం లంకాపురీ దాహనం
పశ్చాద్రావణ కుంభకర్ణ హననం ఏతద్ధిరామాయణమ్॥

ఏకశ్లోకీ శ్రీమద్భాగవతము

ఆదౌ దేవకీ దేవి గర్భ జననం గోపీ గృహే వర్ధనం
మాయా పూతన జీవితాపహరణం గోవర్ధనోద్ధారణం
కంసచ్ఛేదన కౌరవాది హననం కుంతీసుతాం పాలనం
హ్యేతద్భాగవతం పురాణ కథితం శ్రీ కృష్ణ లీలామృతమ్॥

ఏకశ్లోకీ శ్రీమద్భగవద్గీతా

యత్ర యోగీశ్వరః కృష్ణో యత్ర పార్థో ధనుర్ధరః
తత్రశ్రీర్విజయోర్భూతిర్ధ్రువా నీతిర్మతిర్మమ॥

ఏక శ్లోకీ శ్రీమన్మహాభారతము

ధర్మో వివర్ధతి యుధిష్ఠర కీర్తనేన
పాపం ప్రణశ్యతి వృకోదర కీర్తనేన
శత్రుర్వినశ్యతి ధనంజయ కీర్తనేన
మాద్రీసుతౌకథయతాం నభవంతి రోగాః

ఏకశ్లోకీ నవగ్రహ స్తుతి

ఆదిత్యాయ చసోమాయ మంగళాయ బుధాయచ
గురుశుక్ర శనిభ్యశ్చ రాహవే కేతవే నమః||

శ్రీమదాంజనేయ ప్రార్థన

అంజనానందనం వీరం జానకీ శోకనాశనం
కపీశమక్షహంతారం వందేలంకాభయంకరమ్ ||

మనోజవం మారుతతుల్యవేగం
జితేంద్రియమ్ బుద్ధి మతాం వరిష్ఠం
వాతాత్మజం వానరతుల్యముఖ్యం
శ్రీరామదూతం శిరసానమామి||

శ్రీ వేంకటేశ్వర ప్రార్థన

వినావేంకటేశం ననాథో ననాథః
సదా వేంకటేశం స్మరామి స్మరామి |
హరే వేంకటేశ ప్రసీద ప్రసీద
ప్రియం వేంకటేశ ప్రయచ్ఛ ప్రయచ్ఛ||

ప్రత్యక్ష దైవం సూర్య స్తుతి

జయాయ జయభద్రాయ హర్యశ్వాయ నమోనమః
నమోనమస్సహస్రాంశో ఆదిత్యాయ నమోనమః||

ఆది శంకర భగవత్పాద నుతి

శృతి స్మృతి పురాణానాం ఆలయం కరుణాలయం
నమామి భగవత్పాదం శంకరం లోకశంకరమ్||

మహామృత్యుంజయం

త్ర్యంబకం యజామహే సుగంధం పుష్టివర్ధనం
ఉర్వారుకమివ బంధనాత్ మృత్యోర్ముక్షీయ మామృతాత్||

సుందరకాండ పారాయణము

తతోరావణ నీతాయాః సీతాయాః శతృకర్షణః
ఇయేషపదమన్వేష్టుం చారణాచరితేపథి ||

దక్షిణామూర్తి స్తోత్రం

గురవే సర్వలోకానాం భిషజే భవరోగిణాం
నిథయే సర్వవిద్యానాం దక్షిణామూర్తయేనమః

దత్తాత్రేయ స్తుతి

మాలాకుండంచ ఢమరుం శూలం శంఖం సుదర్శనం
దధానం భక్తవరదం దత్తాత్రేయం నమామ్యహమ్||

జ్ఞానప్రదాత హయగ్రీవ స్తుతి

జ్ఞానానందమయం దేవం నిర్మలస్ఫటికాకృతిం
ఆధారం సర్వవిద్యానాం హయగ్రీవ ముపాస్మహే||

ఆరోగ్యప్రదాత ధన్వంతరిస్తుతి

నమామి ధన్వంతరి మాదిదేవం
సురాసురైర్వందిత పాదపద్మం
లోకేజరారుగ్భయ మృత్యునాశం
దాతారమీశం వివిధౌషధీనామ్||

హరిహరసుత అయ్యప్ప స్తుతి

త్రిగుణితమణిపద్మం వజ్రమాణిక్యదండం
శితసుమశరపాశం ఇక్షుకోదండకాండం
మధుఘృత మధుపాత్రం బభ్రణం పద్మహస్తే
హరిహరసుతమీడే చక్రమంత్రాత్మమూర్తిమ్||

శ్రీ రాఘవేంద్ర స్తుతి

పూజ్యాయ రాఘవేంద్రాయ సత్యధర్మ రతాయచ
భజతాం కల్పవృక్షాయ నమతాం కామధేనవే||

శ్రీ సుబ్రహ్మణ్య స్తుతి

షడాననం కుంకుమరక్తవర్ణం
మహామతిం ద్వియమయూరవాహనం
రుద్రస్యసూనుం సరసైన్యనాధం
గుహం సదాహం శరణం ప్రపద్యే||

శ్రీ నటరాజ స్తోత్రం

కృపాసముద్రం సుముఖం త్రినేత్రం
జటాధరం పార్వతి వామభాగం
సదాశివం రుద్రమనంతరూపం
చిదంబరేశం హృదిభావయామి||

శ్రీలక్ష్మీ నృసింహ స్తుతి

శ్రీమత్పయోనిధినికేతన చక్రపాణే
భోగీంద్ర భోగ మణిరాజిత పుణ్యమూర్తే
యోగీశ శాశ్వత శరణ్య భవాబ్దిపోత

లక్ష్మీ నృసింహమమదేహికరావలంబమ్||

సంధ్యాదీపనమస్కారం

దీపంజ్యోతి పరం బ్రహ్మదీపం సర్వతమోపహం

దీపేనసాధ్యతే సర్వం సంధ్యాదీపనమోఽస్తుతే||

తులసీదర్శనము

యన్మూలే సర్వతీర్థాని యన్మధ్యే సర్వదేవతా

యదగ్రేసర్వ వేదాశ్చతులసీం త్వాం నమామ్యహమ్||

అశ్వత్థ దర్శనము

మూలతో బ్రహ్మరూపాయ మధ్యతో విష్ణురూపిణే

అగ్రతః శివరూపాయ వృక్షరాజాయతే నమః||

శివ దర్శనమునకు నందీశ్వర అనుజ్ఞ

నందికేశ మహాభాగ శివధ్యాన పరాయణ

ఉమాశంకర సేవార్థం అనుజ్ఞాం దాతుమర్హసి||

గోమాత ప్రార్థన

గావోమే చాగ్రతో నిత్యం గావః పృష్ఠత ఏవచ

గావోమే హృదయేచైవ గవాంమధ్యే వసామ్యహమ్||

కలిదోష నివారణ

రామనాధ మహాదేవ మాం రక్ష కరుణానిధే

విజయః సతతం బ్రూయాత్కలినాఽసౌనబాధ్యతే||

అగ్ని దేవ స్తుతి

శ్రద్ధాం మేధాం యశః ప్రజ్ఞాం విద్యాం పుష్ఠిం శ్రియం బలం

తేజమాయుష్య మారోగ్యం దేహిమే హవ్యవాహన||

వాస్తుదేవత

నాగపృష్ఠ సమారూఢం శూలహస్తం మహాబలం

పాతాళనాయకం దేవం వాస్తుదేవం నమామ్యహమ్||

గరుత్మంత ప్రార్ధన

కుంకుమాంకిత వర్ణాయ కున్దేన్దు ధవళాయచ

విష్ణు వాహనమస్తుభ్యం పక్షిరాజాయతేనమః||

పిడుగు శబ్దం వినగనే

అర్జునః ఫల్గునః పార్థః కిరీటీ శ్వేతవాహనః

భీభత్సః విజయః కృష్ణః సవ్యసాచీ ధనంజయః||

ఘోర అగ్ని ప్రమాద శమనార్ధం

అగ్నే ఘోరమిదం రూప ముపసంహార తావకం

ప్రసాదం దేవ శివయా తస్మాన్ రక్ష సర్వదా||

దుస్స్వప్న నాశమునకు పరుండబోవుముందుగ

రామస్కందం హనూమంతం వైనతేయం వృకోదరం

శయనేయః పఠేన్నిత్యం దుస్స్వప్నం తస్యనశ్యతి ||

సుమంగళులు ఒంటరిగా పూజలు చేయునపుడు ముందుగా భర్తృస్తుతి చేసి మనసా నమస్కరించనిదే ఫలితము కలుగదు.

నమఃకాంతాయ భర్త్రేచ శరశ్చంద్రస్వరూపిణే

నమః శాంతాయదాంతాయ సర్వదేవాశ్రయాయచ||

కార్యార్థియై వెడలునపుడు కార్యజయమునకు

యశ్శివోనామరూపాభ్యాం యాదేవీ సర్వమంగళా

తయోస్సంస్మరణాత్పుంసాం సర్వతోజయమంగళం

లాభస్తేషాం జయస్తేషాం కుతస్తేషాం పరాభవ

యేషామిందీవరస్యామో హృదయస్థోజనార్దన||

భోజనమునకు ముందుగా

అహం వైశ్వానరో భూత్వా ప్రాణినాం దేహమాశ్రితః
ప్రాణాపాన సమాయుక్తః పచామ్యన్నం చతుర్విధం||

బ్రహ్మార్పణం బ్రహ్మహవిః బ్రహ్మాగ్నౌ బ్రహ్మణాహుతం
బ్రహ్మైవతేన గంతవ్యం బ్రహ్మకర్మ సమాధినా||

అన్నపూర్ణే సదాపూర్ణే శంకర ప్రాణ వల్లభే
జ్ఞానవైరాగ్య సిధ్యర్థం బిక్షాం దేహిచ పార్వతీ||

భోజనానంతరము

అగస్త్యం కుంభకర్ణంచ శమ్యంచ బడబానలం
ఆహారపరిణామార్థం స్మరామిచ వృకోదరమ్||

లోక కల్యాణముకొరకు భగవత్ప్రార్ధన

స్వస్తి ప్రజాభ్యః పరిపాలయంతాం న్యాయేన మార్గేణ
మహింమహీశాః గోబ్రాహ్మణేభ్యః శుభమస్తు
నిత్యం లోకాస్సమస్తా స్సుఖినోభవంతు||

కాలే వర్షతు పర్జన్యః పృధివీ సస్య శాలినీ
దేశోయం క్షోభరహితః బ్రాహ్మణాస్సంతు నిర్భయాః||

సంకటనాశన గణేశ స్తోత్రము

నారద ఉవాచ

ప్రణమ్య శిరసా దేవం గౌరీపుత్రం వినాయకమ్

భక్త్యావసం స్మరేన్నిత్యమాయుః కామార్థ సిద్ధయే

ప్రథమం వక్రతుండం చ ఏకదన్తం ద్వితీయకమ్

తృతీయం కృష్ణ పింగాక్షం గజవక్త్రం చతుర్థకమ్

లంబోదరం పంచమం చ షష్ఠం వికటమేవ చ

సప్తమం విఘ్నరాజం చ ధూమ్రవర్ణం తథాష్టమమ్

నవమం భాలచన్ద్రం చ దశమం తు వినాయకమ్

ఏకాదశం గణపతిం ద్వాదశం తు గజాననమ్

ద్వాదశైతాని నామాని త్రిసన్ధ్యం యః పఠేన్నరః

న చ విఘ్నభయం తస్య సర్వసిద్ధికరం ప్రభో

విద్యార్థీ లభతే విద్యాం ధనార్థీ లభతే ధనమ్

పుత్రార్థీ లభతే పుత్రాన్మోక్షార్థీ లభతే గతిమ్

జపేద్గణపతి స్తోత్రం షడ్భిర్మాసైః ఫలం లభేత్

సంవత్సరేణ సిద్ధిం చ లభతే నాత్ర సంశయః

అష్టేభ్యో బ్రాహ్మణేభ్యశ్చ లిఖిత్వా యః సమర్పయేత్

తస్య విద్యా భవేత్సర్వా గణేశస్య ప్రసాదతః

ఇతి శ్రీ నారద పురాణే

సంకట నాశన గణేశ స్తోత్రం సంపూర్ణమ్

ద్వాదశజ్యోతిర్లింగ స్తోత్రం

సౌరాష్ట్రే సోమనాథంచ శ్రీశైలేమల్లిఖార్జునం
ఉజ్జయిన్యాం మహాకాల మోంకారమమలేశ్వరం
ప్రజ్వల్యాం వైద్యనాథంచ ఢాకిన్యాం భీమశంకరం
సేతు బంధేతు రామేశం నాగేశం దారుకావనే
వారాణస్యాంతు విశ్వేశం త్ర్యంబకం గౌతమీతటే
హిమాలయేతు కేదారం ఘృశ్మేశం చవిశాలకే
ఏతానిజ్యోతిర్లింగాని సాయంప్రాతః పఠేన్నరః
సప్తజన్మకృతంపాపం స్మరణేన వినశ్యతి॥

శ్రీ లింగాష్టకమ్

బ్రహ్మమురారి సురార్చిత లింగమ్
నిర్మల భాసిత శోభిత లింగమ్
జన్మజ దుఃఖ వినాశక లింగమ్
తత్ప్రణమామి సదాశివ లింగమ్

దేవముని ప్రవరార్చిత లింగమ్
కామదహన కరుణాకర లింగమ్
రావణ దర్ప వినాశక లింగమ్
తత్ప్రణమామి సదాశివ లింగమ్

సర్వసుగంధ సులేపిత లింగమ్
బుద్ధి వివర్ధిత కారణ లింగమ్
సిద్ధ సురాసుర వందిత లింగమ్
తత్ప్రణమామి సదాశివ లింగమ్

కనకమహామణి భూషిత లింగమ్
ఫణిపతి వేష్టిత శోభిత లింగమ్
దక్షసుయజ్ఞ వినాశన లింగమ్
తత్ప్రణమామి సదాశివ లింగమ్

కుంకుమ చందన లేపిత లింగమ్
పంకజ హార సుశోభిత లింగమ్
సంచిత పాప వినాశన లింగమ్
తత్ప్రణమామి సదాశివ లింగమ్

దేవగణార్చిత సేవిత లింగమ్
భావై ర్భక్తిభి రేవచ లింగమ్
దినకరకోటి ప్రభాకర లింగమ్
తత్ప్రణమామి సదాశివ లింగమ్

అష్టదళోపరివేష్టిత లింగమ్
సర్వ సముద్భవ కారణ లింగమ్
అష్ట దరిద్ర వినాశన లింగమ్
తత్ప్రణమామి సదాశివ లింగమ్

సురగురు సురవర పూజిత లింగమ్
సురవన పుష్ప సదార్చిత లింగమ్
పరమపరం పరమాత్మక లింగమ్
తత్ప్రణమామి సదాశివ లింగమ్

లింగాష్టక మిదం పుణ్యం యః పఠే చ్ఛివసన్నిధౌ
శివలోక మవాప్నోతి శివేన సహ మోదతే

ఇతి లింగాష్టకం సంపూర్ణమ్

శ్రీకాలభైరవాష్టకం

దేవరాజ సేవ్య మానపావనాంఘ్రి పంకజం
వ్యాళయజ్ఞసూత్ర మిందుశేఖరం కృపాకరమ్
నారదాదియోగి బృంద వందితం దిగంబరం
కాశికాపురాధినాథ కాలభైరవం భజే

భానుకోటి భాస్వరం భవాబ్ధి తారకం పరం
నీలకంఠ మీప్సితార్థదాయకం త్రిలోచనమ్
కాలకాల మంబుజాక్ష మక్షశూల మక్షరం
కాశికాపురాధినాథ కాలభైరవం భజే

శూలటంక పాశ దండపాణి మాదికారణం
శ్యామకాయ మాదిదేవ మక్షరం నిరామయమ్
భీమ విక్రమం ప్రభుం విచిత్ర తాండవ ప్రియం

కాశికాపురాధినాథ కాలభైరవం భజే

భుక్తి ముక్తి దాయకం ప్రశస్త చారు విగ్రహం
భక్త వత్సలం స్థిరం సమస్త లోక నిగ్రహమ్
నిక్వణన్మనోజ్ఞ హేమకింకిణీలసత్కటిం
కాశికాపురాధినాథ కాలభైరవం భజే

ధర్మ సేతు పాలకం త్వధర్మ మార్గ నాశకం
కర్మ పాశమోచకం సుశర్మ దాయకం విభుమ్
స్వర్ణ వర్ణ కేశపాశ శోభితాంగ మండలం
కాశికాపురాధినాథ కాలభైరవం భజే

రత్నపాదుకా ప్రభాభిరామ పాదయుగ్మకం
నిత్య మద్వితీయ మిష్ట దైవతం నిరంజనమ్
మృత్యు దర్పనాశనం కరాళ దంష్ట్ర భీషణం
కాశికాపురాధినాథ కాలభైరవం భజే

అట్టహాస భిన్న పద్మజాండకోశ సంతతిం
దృష్టి పాత నష్ట పాపజాల ముగ్రనాశనమ్
అష్ట సిద్ధి దాయకం కపాలమాలికాధరం
కాశికాపురాధినాథ కాలభైరవం భజే

భూతసంఘనాయకం విశాల కీర్తి దాయకం
కాశివాసి లోకపుణ్య పాపశోధకం విభుమ్

నీతిమార్గ కోవిదం పురాతనం జగత్ప్రభుం
కాశికాపురాధినాథ కాలభైరవం భజే

కాలభైరవాష్టకం పఠంతి యే మనోహరం
జ్ఞానముక్తి సాధనం విచిత్ర పుణ్య వర్ధనమ్
శోక మోహ దైన్య లోభ కోప తాప నాశనం
తేప్రయాంతి కాలభైరవాంఘ్రి సన్నిధిం ధ్రువమ్

వారాణస్యాం భైరవాఖ్యం సంసార భయనాశనమ్
పూర్వ జన్మ కృతం పాపం స్మరణేన వినశ్యతి

శ్రీ విశ్వనాథాష్టకం

గంగా తరంగ కమనీయ జటాకలాపం
గౌరీ నిరంతర విభూషిత వామభాగమ్
నారాయణ ప్రియ మనంగమదాపహారం
వారాణసీ పురపతిం భజ విశ్వనాథమ్

వాచామగోచర మమేయగుణ స్వరూపం
వాగీశ విష్ణు సుర సేవిత పాద పీఠమ్
వామేన విగ్రహ వరేణ కళత్రవంతం
వారాణసీ పురపతిం భజ విశ్వనాథమ్

భూతాధిపం భుజగభూషణ భూషితాంగం
వ్యాఘ్రాజినాంబరధరం జటిలం త్రినేత్రమ్

పాశాంకుశాభయ వరప్రద శూలపాణిం
వారాణసీ పురపతిం భజ విశ్వనాథమ్

శీతాంశు శోభిత కిరీట విరాజమానం
ఫాలేక్షణానల విశోషిత పంచబాణమ్
నాగాధిపారచిత భాసుర కర్ణ పూరం
వారాణసీ పురపతిం భజ విశ్వనాథమ్

పంచాననం దురిత మత్త మతంగజానాం
నాగాంతకం దనుజ పుంగవ పన్నగానామ్
దావానలం మరణ శోక జరాటవీనాం
వారాణసీ పురపతిం భజ విశ్వనాథమ్

తేజోమయం సకల నిష్కల మద్వితీయం
ఆనందకంద మపరాజిత మప్రమేయమ్
నానాత్మకం సగుణ నిర్గుణ మాదిదేవం
వారాణసీ పురపతిం భజ విశ్వనాథమ్

రాగాదిదోష రహితం సుగుణానురాగం
వైరాగ్య శాంతినిలయం గిరిజా సహాయమ్
మాధుర్య ధైర్య నిలయం గరళాభిరామం
వారాణసీ పురపతిం భజ విశ్వనాథమ్

ఆశాం విహాయ పరిహృత్య పరస్య నిందాం

పాపే రతిం చ వినివార్య మనస్సమాధౌ
ఆధార హృత్కమల మధ్యగతం సురేశం
వారాణసీ పురపతిం భజ విశ్వనాథమ్

వారాణసీ పురపతేః పరమేశ్వరస్య
వ్యాఘ్రోక్త మష్టక మిదం పఠతే మనుష్యః
విద్యా శ్శ్రియం విపుల సౌఖ్య మనంత కీర్తిం
సంప్రాప్యదేహవిలయే లభతే చ మోక్షమ్

విశ్వనాథాష్టక మిదం యః పఠేత్ శివసన్నిధౌ
శివలోక మవాప్నోతి శివేన సహ మోదతే

శ్రీ చంద్రశేఖరాష్టకమ్

చంద్రశేఖర చంద్రశేఖర చంద్రశేఖర పాహిమామ్.
చంద్రశేఖర చంద్రశేఖర చంద్రశేఖర రక్షమామ్

రత్న సానుశరాసనం రజతాద్రిశృంగ నికేతనం
శింజినీకృత పన్నగేశ్వర మచ్యుతానలసాయకమ్
క్షిప్రదగ్ధపురత్రయం త్రిదిశాలయై రభివందితం
చంద్రశేఖర మాశ్రయే మమ కిం కరిష్యతి వై యమ:

పంచ పాదపపుష్ప గంధ పదాంబుజద్వయ శోభితం
ఫాలలోచన జాతపావక దగ్ధమన్మథ విగ్రహమ్

భస్మదిగ్ధకళేబరం భవనాశనం భవ మవ్యయం
చంద్రశేఖర మాశ్రయే మమ కిం కరిష్యతి వై యమ:

మత్తవారణముఖ్యచర్మ కృతోత్తరీయమనోహరం
పంకజాసన పద్మలోచన పూజితాంఘ్రిసరోరుహమ్
దేవసింధుతరంగ శీకర సిక్త శుభ్ర జటాధరం
చంద్రశేఖర మా శ్రయే మమ కిం కరిష్యతి వై యమ:

యక్షరాజసఖం భగాక్షహరం భుజంగవిభూషణం
శైలరాజసుతాపరిష్కృత చారువామకళేబరమ్
క్ష్వేళనీలగళం పరశ్వధధారిణం మృగధారిణం
చంద్రశేఖర మాశ్రయే మమ కిం కరిష్యతి వై యమ:

కుండలీకృత కుండలేశ్వర కుండలం వృషవాహనం
నారదాది మునీశ్వరస్తుత వైభవం భువనేశ్వరమ్
అంధకాంతక మాశ్రితామర పాదపం శమనాంతకం
చంద్రశేఖర మాశ్రయే మమ కిం కరిష్యతి వై యమ:

భేషజం భవరోగిణా మఖిలాపదా మపహారిణం
దక్షయజ్ఞ వినాశనం త్రిగుణాత్మకం త్రివిలోచనమ్
భుక్తిముక్తి ఫలప్రదం సకలాఘసంఘ నిబర్హణం
చంద్రశేఖర మాశ్రయే మమ కిం కరిష్యతి వై యమ:

భక్తవత్సల మర్చితం నిధిమక్షయం హరిదంబరం
సర్వభూతపతిం పరాత్పర మప్రమేయ మనుత్తమమ్
సోమవారిన భూ హుతాశన సోమపా నిఖిలాకృతిం
చంద్రశేఖర మాశ్రయే మమ కిం కరిష్యతి వై యమ:

విశ్వసృష్టి విధాయినం పునరేవ పాలనతత్పరం
సంహరంత మపి ప్రపంచ మశేషలోక నివాసినం
క్రీడయంత మహర్నిశం గణనాథయూథసమన్వితం
చంద్రశేఖర మాశ్రయే మమ కిం కరిష్యతి వై యమ:

మృత్యుభీత మృకండుసూను కృత స్తవం శివసన్నిధౌ
యత్ర కుత్ర చ య: పఠేన్న హి తస్య మృత్యుభయం భవేత్
పూర్ణమాయు రరోగతా మఖి లార్థ సంపద మాదరం
చంద్రశేఖర ఏవ తస్య దదాత ముక్తి మయత్నత:

ఇతి శ్రీ మాఘమాహాత్మే మార్కండేయకృతం
శ్రీ చంద్రశేఖరాష్టకం సంపూర్ణమ్

శ్రీ బిల్వాష్టకం

త్రిదళం త్రిగుణాకారం, త్రినేత్రంచ త్రియాయుధమ్
త్రిజన్మ పాపసంహారం ఏకబిల్వం శివార్పితమ్

త్రిశాఖైర్బిల్వపత్రైశ్చ అచ్ఛిద్రైః కోమలైశ్శుభైః

తవపూజాం కరిష్యామి ఏకబిల్వం శివార్పితమ్

దర్శనం బిల్వవృక్షస్య స్పర్శనం పాపనాశనమ్
అఘోర పాపసంహారం ఏకబిల్వం శివార్పితమ్

సాలగ్రామేషు విప్రేషు తటాకే వనకూపయోః
యజ్ఞకోటి సహస్రాణాం ఏకబిల్వం శివార్పితమ్

దంతకోటి సహస్రేషు అశ్వమేధ శతానిచ
కోటికన్యా ప్రదానేన ఏకబిల్వం శివార్పితమ్

ఏకంచ బిల్వపత్రైశ్చ కోటియజ్ఞ ఫలం లభేత్
మహాదేవైశ్చ పూజార్థం ఏకబిల్వం శివార్పితమ్

కాశీ క్షేత్ర నివాసంచ కాలభైరవ దర్శనమ్
గయాప్రయాగ మే దృష్ట్వా ఏకబిల్వం శివార్పితమ్

ఉమయా సహదేవేశం వాహనం నందిశంకరమ్
ముచ్యతే సర్వపాపేభ్యో ఏకబిల్వం శివార్పితమ్

లక్ష్మీ నృసింహా స్తోత్రం

శ్రీమత్ప యోనిధి నికేతన! చక్రపాణే
భోగీంద్ర భోగమణి రాజిత పుణ్యమూర్తే
యోగీశ శాశ్వత శరణ్య భవాబ్ధిపోత
లక్ష్మీనృసింహా మమదేహి కరావలంబమ్

బ్రహ్మేంద్ర రుద్ర మరుదర్క కిరీటకోటి
సంఘట్టి తాంఘ్రికమలామల కాంతి కాంత
లక్ష్మీ లసత్కుచ సరోరుహ రాజహంస
లక్ష్మీ నృసింహ మమదేహి కరావలంబమ్

సంసారదావదహనాకుల భీకరోరు
జ్వాలావలీభి రతిదగ్ధతనూరుహస్య
త్వత్పాదపద్మసరసీం శరణాగతస్య
లక్ష్మీనృసింహ మమదేహి కరావలంబమ్

సంసారజాలపతితస్య జగన్నివాస
సర్వేంద్రియార్థ బడిశాగ్రఝషోపమన్య
ప్రోత్ఖండిత ప్రచురతాటక మస్తకస్య
లక్ష్మీ నృసింహ మమదేహి కరావలంబమ్

సంసారకూప మతిఘోర మగాధ మూలం
సంప్రాప్య దుఃఖశత సర్పసమాకులస్య
దీనస్య దేవ కృపయా పద మాగతస్య
లక్ష్మీనృసింహ మమదేహి కరావలంబమ్

సంసార భీకర కరీంద్రక రాభిఘాత
నిష్పీడ్యమాన వపుషస్సకలార్తి నాశ
ప్రాణప్రయాణ భవభీతి సమాకులస్య

లక్ష్మీ నృసింహ మమదేహి కరావలంబమ్

సంసార సర్ప విషదగ్ధ మహోగ్ర తీవ్ర
దంష్ట్రాగ్రకోటి పరిదష్ట వినష్ట మూర్తే
నాగారి వాహన సుధాబ్ధి నివాస శౌరే
లక్ష్మీనృసింహ మమదేహి కరావలంబమ్

సంసార వృక్ష మఘబీజ మనంతకర్మ
శాఖాయుతం కరణపత్ర మనంగ పుష్పం
ఆరుహ్యా దుఃఖపలితం పతితో దయాళో
లక్ష్మీనృసింహ మమదేహి కరావలంబమ్

సంసార సాగర విశాల కరాళ కాల
నక్ర గ్రహ గ్రసిత నిగ్రహ విగ్రహస్య
వ్యగ్రస్య రాగరసనోర్మి నిపీడితస్య
లక్ష్మీనృసింహ మమదేహి కరావలంబమ్

సంసారఘోర గహనే చరతో మురారే
మారోగ్ర భీకర మృగప్రచురార్ధి తస్య
ఆర్తస్యమత్సర నిదాఘ నిపీడితస్య
లక్ష్మీనృసింహ మమదేహి కరావలంబమ్

బద్ధ్వాగళే యమభటా బహు తర్జయంతః
కర్షంతి యత్ర భవపాశశతైర్యుతం మాం

ఏకాకినం పరవశం చకితం దయోళో
లక్ష్మీనృసింహ మమదేహి కరావలంబమ్

లక్ష్మీపతే కమలనాభ సురేశ విష్ణో
యజ్ఞేశ యజ్ఞ మధుసూదన విశ్వరూప
బ్రహ్మణ్య కేశవ జనార్దన వాసుదేవ
లక్ష్మీనృసింహ మమదేహి కరావలంబమ్

ఏ కేన చక్ర మపరేణ కరేణ శంఖ మన్యేన
సింధుతనయా మవలంబ్య తిష్ఠన్
వామేత రేణ వరదాభయ పద్మచిహ్నం
లక్ష్మీనృసింహ మమదేహి కరావలంబమ్

అంధస్య మే హృదవివేక మహాధనస్య
చోరైఃప్రభో బలిభి రింద్రియ నామధేయైః
మోహాంధకార నివ హే వినిపాతితస్య
లక్ష్మీ నృసింహ మమదేహి కరావలంబమ్

ప్రహ్లాద నారద పరాశర పుండరీక వ్యాసాది
భాగవత పుంగవ హృన్నివాస
భక్తానురక్త పరిపాలన పారిజాత
లక్ష్మీనృసింహ మమదేహి కరావలంబమ్

లక్ష్మీనృసింహ చరణాబ్జ మధువ్రతేన

స్తోత్రం కృతం శుభకరం భువి శంకరేణ
యే తత్పఠంతి మనుజా హరిభక్తి యుక్తా
స్తేయాంతి తత్పద సరోజ మఖండరూపమ్

అష్టాదశ శక్తిపీఠ స్తోత్రం

లంకాయాం శాంకరీదేవి కామాక్షీ కంచికాపురే
ప్రద్యుమ్నే శృంఖలాదేవి చాముండా క్రౌంచ పట్టణే
అలంపుర్యాం జోగులాంబా శ్రీశైలే భ్రమరాంబికా
కొల్హాపుర్యాం మహాలక్ష్మీ మాయాయామేకవీరికా
ఉజ్జయిన్యాం మహాకాళీ పీఠికాయాం పురుహూతికా
ఓఢ్యాంయాం గిరిజాదేవీ మాణిక్యా దక్షవాటికే
హరిక్షేత్రే కామరూపీ ప్రయాగే మాధవేశ్వరీ
జ్వాలాయాం వైష్ణవీదేవీ గయామాంగల్యగౌరికా
వారాణస్యాం విశాలాక్షీ కాశ్మీరేతు సరస్వతీ
సంధ్యాకాలే పఠేన్నిత్యం సర్వశత్రునివారణం
సర్వరోగహరం దివ్యం సర్వసంపత్కరం శుభం
అగస్త్యమునినాప్రోక్తం మహాపాతక నాశనమ్

శ్రీ అన్న పూర్ణాష్టకం

నిత్యానందకరీ వరా భయకరీ సౌందర్య రత్నాకరీ
నిర్ధూతాఖిల ఘోర పాపనికరీ ప్రత్యక్ష మాహేశ్వరీ

ప్రాలేయాచల వంశ పావనకరీ కాశీపురాధీశ్వరీ
బిక్షాం దేహి కృపావలంబనకరీ మాతాన్నపూర్ణేశ్వరీ

నానారత్న విచిత్ర భూషణకరీ హేమాంబరాడంబరీ
ముక్తాహార విడంబమాన విలసద్వక్షోజ కుంభాంతరీ
కాశ్మీరాగరు వాసితాంగరుచిరా కాశీపురాధీశ్వరీ
బిక్షాం దేహి కృపావలంబనకరీ మాతాన్నపూర్ణేశ్వరీ

యోగానందకరీ రిపుక్షయకరీ ధర్మైక నిష్ఠాకరీ
చంద్రార్కానలభాసమానల హరీ త్రైలోక్య రక్షాకరీ
సర్వైశ్వర్య కరీ తపః ఫలకరీ కాశీపురాధీశ్వరీ
బిక్షాం దేహి కృపావలంబనకరీ మాతాన్నపూర్ణేశ్వరీ

కైలాసాచల కందరాలయకరీ గౌరీ హ్యుమా శాంకరీ
కౌమారీ నిగమార్థ గోచనకరీ హ్యోంకార బీజాక్షరీ
మోక్షద్వార కవాట పాటనకరీ కాశీపురాధీశ్వరీ
బిక్షాం దేహి కృపావలంబనకరీ మాతాన్నపూర్ణేశ్వరీ

దృశ్యాదృశ్య విభూతి పావనకరీ బ్రహ్మాండ భాండోదరీ
లీలానాటక సూత్రఖేలనకరీ విజ్ఞాన దీపాంకురీ
శ్రీ విశ్వేశ మనః ప్రమోదనకరీ కాశీ పురాధీశ్వరీ
బిక్షాందేహి కృపావలంబనకరీ మాతాన్నపూర్ణేశ్వరీ

ఆదిక్షాంత సమస్త వర్ణనకరీ శంభుప్రియే శాంకరీ
కాశ్మీరే త్రిపురేశ్వరీ త్రినయనీ విశ్వేశ్వరీ శర్వరీ
స్వర్గద్వార కవాట పాటనకరీ కాశీపురాధీశ్వరీ
బిక్షాం దేహి కృపావలంబనకరీ మాతాన్నపూర్ణేశ్వరీ

ఉర్వీ సర్వ జయేశ్వరీ జయకరీ మాతా కృపా సాగరీ
నారీ నీల సమాన కుంతల ధరీ నిత్యాన్నదానేశ్వరీ
సాక్షాన్మోక్షకరీ సదా శుభకరీ కాశీపురాధీశ్వరీ
బిక్షాం దేహి కృపావలంబనకరీ మాతాన్నపూర్ణేశ్వరీ

చంద్రార్కానలకోటికోటి సదృశీ చంద్రాంశు బింబాధరీ
చంద్రార్కాగ్ని సమానకుండల ధరీ నిత్యాన్నదానేశ్వరీ
మాలాపుస్తక పాశమంకుశధరీ కాశీపురాధీశ్వరీ
బిక్షాం దేహి కృపావలంబనకరీ మాతాన్నపూర్ణేశ్వరీ

దేవీ సర్వ విచిత్ర రత్నరచితా దాక్షాయణీ సుందరీ
వామాచారుపయోధరా మధురసా సౌభాగ్య సంపత్కరీ
భక్తాభీష్టకరీ దశా (దయా) శుభకరీ కాశీ పురాధీశ్వరీ
బిక్షాం దేహి కృపావలంబనకరీ మాతాన్నపూర్ణేశ్వరీ

క్షత్రత్రాణకరీ మహాభయహరీ మాతా కృపాసాగరీ
సాక్షా న్మోక్షకరీ సదాశివకరీ విశ్వేశ్వరీ శ్రీధరీ
దక్షాక్రందకరీ నిరామయకరీ కాశీపురాధీశ్వరీ

బిక్షాం దేహి కృపావలంబనకరీ మాతాన్నపూర్ణేశ్వరీ

అన్నపూర్ణే సదా పూర్ణే శంకర ప్రాణ వల్లభే
జ్ఞానవైరాగ్య సిద్ధ్యర్థం బిక్షాం దేహి చ పార్వతి
మాతాచ పార్వతీదేవీ పితా దేవో మహేశ్వరః
బాంధవాః శివభక్తా శ్చ స్వదేశో భువనత్రయమ్

శ్రీ రాజరాజేశ్వర్యష్టకమ్

అంబా శాంభవి చంద్రమౌళి రబలా పర్ణాఉమా పార్వతీ
కాళీ హైమావతీ శివా త్రినయనీ కాత్యాయినీ బైరవీ
సావిత్రీ నవయౌవనీ శుభకరీ సామ్రాజ్యలక్ష్మీ ప్రదా
చిద్రూపీ పరదేవతా భగవతీ శ్రీ రాజరాజేశ్వరీ

అంబా మోహిని దేవతా త్రిభువనీ ఆనందసంధాయినీ
వాణీపల్లవపాణి వేణుమురళీగాన ప్రియాలోలినీ
కళ్యాణీ ఉడురాజబింబవదనా ధూమ్రాక్ష సంహారిణీ
చిద్రూపీ పరదేవతా భగవతీ శ్రీ రాజరాజేశ్వరీ

అంబానూపుర రత్న కంకణధరీ కేయూరహారావళీ
జాజీపంకజ వైయంతి లహరీ గ్రేవేయ వైరాజితా
వీణా వేణు వినోదమండితకరా వీరాసనే సంస్థితా
చిద్రూపీ పరదేవతా భగవతీ శ్రీ రాజరాజేశ్వరీ

అంబా రౌద్రిణి భద్రకాళి బగళా జ్వాలాముఖీ వైష్ణవీ

బ్రహ్మాణీ త్రిపురాంతకీ సురనుతాదేదీప్యమానోజ్జ్వలా
చాముండా శ్రిత రక్ష పోషజననీ దాక్షాయణీ పల్లవీ
చిద్రూపీ పరదేవతా భగవతీ శ్రీ రాజరాజేశ్వరీ

అంబా శూలధనుః కుశాంకుశధరీ అర్ధేందు బింబాధరీ
వారాహీ మధుకైటభ ప్రశమనీ వాణీరమా సేవితా
మల్లాద్యాసురమూకదైత్యదమనీ మాహేశ్వరీ అంబికా
చిద్రూపీ పరదేవతా భగవతీ శ్రీ రాజరాజేశ్వరీ

అంబా సృష్టి వినాశ పాలనకరీ ఆర్యాసు సంశోభితా
గాయత్రీ ప్రణవాక్షరామృతరసః పూర్ణానుసంధీకృతా
ఓంకారీ వినుతా సురార్చితపదా ఉద్దండ దైత్యాపహా
చిద్రూపీ పరదేవతా భగవతీ శ్రీ రాజరాజేశ్వరీ

అంబా శాశ్వత ఆగమాది వినుతా ఆర్యామహాదేవతా
యా బ్రాహ్మాది పిపీలికాంత జననీ యావై జగన్మోహినీ
యాపంచ ప్రణవాది రేఫజననీ యాచిత్కళా మాలినీ
చిద్రూపీ పరదేవతా భగవతీ శ్రీ రాజరాజేశ్వరీ

అంబాపాలిత భక్తరాజరనిశం అంబాష్టకం యఃఫఠేత్
అంబాలోక కటాక్షవీక్ష కలితా ఐశ్వర్య మహ్యాహతా
అంబాపావన మంత్రరాజ పఠనా ద్యంతేన మోక్షప్రదా
చిద్రూపీ పరదేవతా భగవతీ శ్రీ రాజరాజేశ్వరీ

శ్రీ భ్రమరాంబికాష్టకమ్

రవి సుధాకర వహ్నిలోచన రత్నకుండల భూషిణీ
ప్రవిమలంబుగ మమ్ము నేలెడి భక్తజన చింతామణీ
అవని జనులకు కొంగు బంగారైన దైవశిఖామణీ
శివుని పట్టపురాణి గుణమణి శ్రీగిరి భ్రమరాంబికా

కలియుగంబున మానవులకును కల్పతరువై యుండవా
వెలయగను శ్రీ శిఖరమందున విభవమై విలసిల్లవా
ఆలసింపక భక్తవరులకు అష్టసంపద లీయవా
జిలుగు కుంకుమ కాంతిరేఖల శ్రీగిరి భ్రమరాంబికా

అంగ వంగ కళింగ కాశ్మీరాంధ్ర దేశములందునా
పొంగుచును వరహాట కొంకణ పుణ్య భూముల యందునూ
రంగుగా కర్ణాట రాట మరాఠ దేశములందునూ
శృంగిణీ దేశముల వెలసిన శ్రీగిరి భ్రమరాంబికా

అక్షయంబుగ కాశిలోపల అన్నపూర్ణ భవానివై
సాక్షి గణపతి గన్నతల్లివి సద్గుణాన్విత శాంభవీ
మోక్ష మొసగెడు కనకదుర్గవు మూలకారణ శక్తివీ
శిక్షజేతువు ఘోరభవముల శ్రీగిరి భ్రమరాంబికా

ఉగ్రలోచన నటవధూమణి కొప్పు గలిగిన భామినీ
విగ్రహంబుల కెల్ల ఘనమై వెలయు శోభల కారిణీ

అగ్రపీఠమునందు వెలసిన ఆగమార్థ విచారిణీ
శీఘ్రముగను వరమ్ము లిత్తువు శ్రీగిరి భ్రమరాంబికా

సోమశేఖరు పల్లవాధరి సుందరీమణి ధీమణీ
కోమలాంగి కృపాపయోనిధి కుటిలకుంతల యోగినీ
నా మనంబున బాయకుండుము నగకులేశుని నందినీ
సీమలోన ప్రసిద్ధికెక్కిన శ్రీగిరి భ్రమరాంబికా

భూతనాథుని వామభాగము పొందుగా జేకొంటివా
ఖ్యాతిగను శ్రీశైలమందున ప్రీతిగా నెలకొంటివా
పాతకంబుల బాఱద్రోలుచు భక్తులను చేకొంటివా
శ్వేతగిరిపై వెలసియున్న శ్రీగిరి భ్రమరాంబికా

